
మంత్రి హరీశ్‌రావుకు ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేస్తున్న వికాస తరంగిణి సభ్యులు


మంత్రికి ఏకగ్రీవ తీర్మానపత్రం అందజేస్తున్న ఎస్సీ(మాదిగ) సంఘం సభ్యులు

# సిద్దిపేట.. అభివృద్ధికి అధ్యయన కేంద్రం

- సిద్దిపేట ప్రజల ప్రేమను గుండెల్లో పెట్టుకుంటా : మంత్రి హరీశ్‌రావు
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 9 : సిద్దిపేట అభివృద్ధికి అధ్యయన కేంద్రమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని శివానుభవ మండపంలో మంత్రి సమక్షంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు, ఆర్యవైశ్య మహిళలు, సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్లు ప్రజాసేవలో తాను ఉంటే, ఎన్నికల్లో మీ వెంట మేము ఉంటామని ప్రజలు ఆశీస్సులు ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. నాడు ఉద్యమంలో.. నేడు అభివృద్ధిలో ఎంతో మంది వచ్చి నేర్చుకొని వెళ్లారన్నారు. ఎలప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. సిద్దిపేటను అభివృద్ధిలో మరింత ఎత్తులో ఉంచుతానన్నారు.

### వికాస తరంగిణి సభ్యుల మద్దతు

సిద్దిపేట వికాసతరంగిణి సభ్యులు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని మంత్రి హరీశ్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి ఆశీస్సులు, మీ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. ఏకాదశి రోజున ఎనలేని ప్రేమను చూపించిన మీ అభిమానం ఎప్పటికీ మరువలేనన్నారు. ఎన్నికలప్పుడు వచ్చేవారు, ఎల్లప్పుడూ మీ శ్రేయస్సు కోరేవారు ఎవరో ఆలోచించుకోవాలన్నారు.

### జనశక్తి నేత వంగల సంతోశ్ చేరిక

జనశక్తి నేత వంగల సంతోశ్ తన ఉద్యమ అనుచరులు 95 మందితో కలిసి మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గురురువారం మంత్రి సమక్షంలో సంతోశ్ తన అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో విష్ణు, అఖిల్, శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, నరేందర్, స్వామి, మహేశ్, రాజు, తిరుపతి, లక్ష్మణ్ ఉన్నారు.

### బీజేవైఎం కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

సిద్దిపేట రూరల్ మండలం బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మహేందర్‌తో పాటు కార్యదర్శి సంతోశ్ ఆధ్వర్యంలో దాదాపు 20 మంది యువకులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అంతకుముందు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు మంత్రి సమక్షంలో 20మంది బీఆర్ఎస్‌లో చేరారు.

### మాదిగ సంఘం సంపూర్ణ మద్దతు

సిద్దిపేట పట్టణ ఎస్సీ(మాదిగ) సంఘం మంత్రి హరీశ్‌రావు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. అంతకుముందు సిద్దిపేట పట్టణంలో బతుకమ్మ, బోనాల ఆటపాటలతో భారీ ర్యాలీ నిర్వహించి మంత్రికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన కొద్ది సేపు డప్పు వాయించి కార్యకర్తలను ఉత్సాహపర్చారు.

### అభిమానం నిండుగా..

సిద్దిపేట కమాన్, నవంబర్ 9 : మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ రావాలని కోరుకుంటూ బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌తోపాటు పలువురు యువకులు వినూత్నంగా ప్రచారం చేశారు. మంత్రి ఫొటోను మొబైల్ డిస్‌ప్లే పై పెట్టుకొని అభిమానం చాటుకుంటున్నారు. తమతోపాటు పలువురు నెటిజన్ల మద్దతు కోరుతూ ప్రచారం చేస్తున్నారు.


తమ మొబైల్ డిస్‌ప్లేపై మంత్రి హరీశ్‌రావు ఫొటోతో అభిమానం చాటుకున్న యువకులు


సిద్దిపేట స్టేడియంలో క్రికెట్ ఆడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

## గ్రామీణ ప్రాంత క్రికెట్ అభివృద్ధికి కృషిచేస్తా

సిద్దిపేట, నవంబర్ 9 : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పనిచేస్తున్నదని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేటలోని ఆచార్య జయశంకర్ స్టేడియాన్ని సందర్శించి మొక్కలు నాటారు. కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్, ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట క్రీడాకారులు ఆఫ్రిది, అబ్రహార్ రంజీ జట్టుకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. హెచ్‌సీఏ తెలంగాణ ప్రజల సొత్త అన్నారు. సిద్దిపేటలో రంజీ మ్యాచ్ ఆడేలా కృషిచేస్తానన్నారు. ఫిబ్రవరిలో జరిగే సీసీఎల్ క్రికెట్ లీగ్‌ను ఒక మ్యాచ్ ఆడేలా చూస్తామన్నారు. ఎన్నికల తర్వాత మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఎమ్మెల్యే లెవెల్స్ మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియానికి బౌలింగ్ మిషన్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్, విజయ్ మాజీద్, బాబు, రాజేందర్‌రెడ్డి, అక్బర్ ఉన్నారు.

## ఘనంగా జాతీయ లీగల్ సర్వీసెస్ దినోత్సవం

సిద్దిపేట టౌన్, నవంబర్ 9 : కేంద్రం ప్రభుత్వం పేదలకు న్యాయ సహాయం అందించాలనే సంకల్పంతో 1952 సంవత్సరంలో ఉచిత లీగల్ సర్వీసెస్‌ను సేవలను ప్రారంభించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లీగల్ సర్వీసెస్ దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో లీగల్ అవేర్‌నెస్ సదస్సును చేపట్టారు. అంతకుముందు కళాశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డితో కలిసి న్యాయమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, న్యాయవాది సయ్యద్ రియాజుద్దీన్, పారా లీగల్ సిబ్బంది చిరంజీవులు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీపీ, కలెక్టరేట్ సందర్శన

సిద్దిపేట అర్బన్, నవంబర్ 9 : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌ను గురువారం ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా సందర్శించారు. సీపీ కార్యాలయంలో ఉన్న పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాల గురించి సీపీ శ్వేత అబ్జర్వర్‌కు వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జిల్లాలో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని తెలుసుకోవాలంటే నంబర్‌కు 871266 7306కు ఫోన్ చేయాలన్నారు. దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్‌తోపాటు హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాల ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్లు వేర్వేరుగా కలెక్టరేట్‌లో పలు విభాగాలను పరిశీలించారు.

### ఎన్నికల జనరల్ అబ్జర్వర్‌ను కలిసిన జిల్లా ఎన్నికల అధికారి

తెలంగాణ శాసనసభ ఎన్నికల జనరల్ అబ్జార్వర్ (దుబ్బాక, గజ్వేల్) మన్మోహన్ ప్రసాద్‌ను సిద్దిపేట పట్టణ శివారులోని హరిత మినర్వా హోటల్‌లో గురువారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణ సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.


సిద్దిపేట టౌన్ : 42 వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ శోభారాణి



సిద్దిపేట రూరల్ : ఏకగ్రీవ తీర్మానం అందిస్తున్న పుల్లూరు ముదిరాజ్ సంఘం సభ్యులు

# ఇంటింటి బీఆర్ఎస్ శ్రేణులు

**మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా ప్రచారం**

సిద్దిపేట టౌన్/సిద్దిపేట రూరల్/సిద్దిపేట కమాన్/నారాయణరావుపేట, నవంబర్ 9 : మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా నియోజకవర్గంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 20వార్డు కౌన్సిలర్ రియాజ్ నేతృత్వంలో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం హరీశ్‌రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుస్సాపూర్ గ్రామంలో హరీశ్‌రావు చేసిన పనులు గుర్తు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మా ఓట్లన్నీ మంత్రి హరీశ్‌రావుకి గంపగుత్తగా వేస్తామని నారాయణరావుపేట మండలంలోని శనగకుంట్ల గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.


నారాయణరావుపేట: ఏకగ్రీవ తీర్మానపత్రం అందజేస్తున్న గ్రామస్తులు


సిద్దిపేట కమాన్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.